


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు ఆదివారం 03 డిసెంబర్ 2023 | www.navatelangana.com

తెలంగాణ శాసనసభ ఎన్నికల కౌంటింగ్ నేడు జరగనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో గెలుపు ఎవరికి వరిస్తుందోనని సర్వత్ర చర్చ జరుగుతున్నది. గెలుపు పై అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. పోలింగ్ అయిన ఓటింగ్ ను సామాజిక వర్గాల వారిగా విభజించి సరళి చేస్తూ గెలుపోటములపై అంచనాలు వేసుకుంటున్నారు. ఎవరికి వారే లెక్కలు వేసుకుంటూ గెలుపు పై ధీమా వ్యక్తం చేస్తున్నారు. తాము ప్రత్యర్థి పార్టీలకు సమానంగా, కొన్నిచోట్ల అధికంగా డబ్బు, మద్యం మాంసాన్ని పంపిణీ చేశామని ఓటర్లు అందరూ తమకే ఓటు వేశారని గెలుపు కచ్చితంగా వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నెల రోజులుగా ఎన్నికల ప్రచారంలో రచించిన వ్యూహాలు, ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు చేసిన ప్రయత్నాలు తమకు అనుకూలంగా మారుతాయనే అంచనాల్లో ఉన్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం కానున్న కౌంటింగ్ తొలత పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. అనంతరం రౌండ్ల వారిగా ఓట్ల లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. మొదటి ఫలితం మిర్యాలగూడది కాగా దేవరకొండ చివరి ఫలితంగా వెలవడం ఉంది.

గెలుపెవరిదో..!

నేడే కౌంటింగ్



- ఎవరి లెక్కలు వారివే..
- తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- గెలుపోటములపై సర్వత్రా చర్చ... టెన్షన్
- మొదటి ఫలితం మిర్యాలగూడదే
- చివరి ఫలితం దేవరకొండ

నవతెలంగాణ -మిర్యాలగూడ

ప్రధానంగా అధికార బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు ఓట్లకు పెద్ద ఎత్తున డబ్బు, మద్యం, మాంసాన్ని అందించామని తప్పక ఓటు వేసి ఉంటారని ధీమాలో ఉన్నారు. ఆ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రధానంగా ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి, రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా, ఆయా సామాజిక వర్గాలకు వ్యక్తిగత సబ్సిడీ రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, కేసీఆర్ కిట్టు, మిషన్ భగీరథ నీళ్లు, తదితరుల పథకాల తో పాటు ఆయా గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు పల్లె ప్రగతి వైకుంఠధామాలు, రైతు వేదికల తో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో సంక్షేమ పథకాలు తమకు కలిసివస్తాయని ధీమాలో ఉన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకత, అమలుకాని సంక్షేమ పథకాలు, ప్రభుత్వ అవినీతి, నిరుద్యోగ సమస్య, ఉద్యోగుల సమస్యలు తమకు ఓట్లుగా మారాయని, దీనికితోడు తాము మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలు ప్రజలు నమ్మి ఓట్లు వేశారని అవే తమకు గెలిపించి అధికారంలోకి తీసుకువస్తాయనే నమ్మకంతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం వచ్చిందని, సామాజిక స్పృహ కలిగిన వారందరూ తమవైపు ఉన్నారని, చైతన్యవంతులైన ప్రజలు ప్రలోభాలకు తలగకుండా తమకు ఓటు వేశారని ఎలాగైనా ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెడతామని ధీమాలో సీపీఐ(ఎం) నాయకులు ఉన్నారు. కేంద ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేకత తమ కలిసి వస్తుందని జిల్లాలో ఆశించిన ఫలితాలు సాధిస్తామని సంకల్పంతో బీజేపీ నాయకులు ఉన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన బహుజన సమాజ్ పార్టీకి ▸ మిగతా 7లో...



తగ్గేదే లే...

- సీడబ్ల్యుసీ, కేఆర్ఎంబీ సూచనలు బేఖాతర్
- డ్యామ్‌ను పరిశీలించిన సీడబ్ల్యుసీ, కేఆర్ఎంబీ సభ్యులు
- 6 తేదీ వరకు సమావేశం లేదు
- కుడి కాల్వ ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- ఇరు రాష్ట్రాలు ఒకరిపై ఒకరు కేసు నమోదు
- రెండు గేట్లలో ఒక గేటు మూసివేత

▸ వివరాలు మెయిన్‌లో..



ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

- స్ట్రాంగ్ రూములకు భద్రతపరమైన ఏర్పాట్లు
- సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ
- ఐడీ కార్డు ఉన్నవారికే లోనికి అనుమతి
- 7 గంటలకే ఏజెంట్లు వారి స్థానాల్లో అందుబాటులో ఉండాలి
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి.కర్ణన్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నేడు జరిగే సాధారణ ఎన్నికల్లో లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లుపూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ తెలిపారు. శనివారం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి లో కౌంటింగ్ అబ్జర్వర్లు ప్రతీ పాల్ చౌహాన్, ఆర్. మనుల్ రాజ్, జైనేంద్ర సింగ్, ఎస్పీ అపూర్వరావుతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను ▸ మిగతా 7లో...



సమస్యల పరిష్కారం కోసం... భవిష్యత్‌లో ప్రజా పోరాటాలు

- సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

▸ వివరాలు మెయిన్‌లో..

ఇది చాలా తీవ్రమైన అంశం



- ఏపీ ప్రభుత్వం దుస్సహాసం చేసింది
- సాగర్ ప్రాజెక్టుపై దండయాత్ర చేసి గేట్లను ఆక్రమించడం దుర్మార్గపు చర్య
- రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది
- ఎగ్జిట్ పోల్స్ అన్ని ఫాల్స్
- విలేకర్ల సమావేశంలో గుత్తా సుఖేందర్ రెడ్డి

▸ వివరాలు మెయిన్‌లో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

మన గెలుపును ఎవరూ ఆపలేరు

- 10 వేల మెజారిటీతో నల్లగొండ గడ్డపై గులాబీ జెండా ఎగురుతుంది
- టికెట్లు అమ్ముకొని ఖర్చు పెట్టిన దొంగ కోమటిరెడ్డి
- చెత్త అంతా పోయింది.. ఇక నిఖార్సయిన కార్యకర్తలే మన వద్దే ఉన్నారు
- ఆత్మీయ సభలా లేదు.. విజయోత్సవ సభలా ఉంది
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అవినీతి డబ్బు సంచులు మన అభివృద్ధి గెలుపును ఆపలేదని, 10 వేల మెజారిటీతో నల్గొండ గడ్డపై గులాబీ జెండా ఎగురుతుందని, కార్యకర్తలెవరూ అధైర్య పడొద్దని కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. వెన్నుపోటు నాయకుల వల్ల మెజారిటీ తగ్గుతుందేమోగానీ.. లేదంటే 25 వేల మెజారిటీతో గెలుపొందేవారమని అన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని లక్ష్మీగార్డెన్స్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో కంచర్ల భూపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. సైలెంట్ ఓటింగ్‌తో ప్రజలంతా అభివృద్ధికే ఓటేశారన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి టిక్కెట్లు అమ్ముకుని వచ్చిన పాపపు సొమ్ముతో నల్లగొండలో వెన్నుపోటు నాయకులను పశువుల్లా కొనగలిగాడేమోగానీ, నిఖార్సయిన గులాబీ సైనికులను కొనలేకపోయాడని అన్నారు. 2018లో సర్వేలన్నీ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వచ్చాయని కానీ అత్యధిక మెజారిటీతో కేసీఆర్ ఏ సీఎం అయ్యారని, ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్ అవుతదని భూపాల్ రెడ్డి గుర్తు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చకిలం అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడే నాయకుడు భూపాల్ రెడ్డి అని కొనియాడారు. ఒక ఎమ్మెల్యే అనుకుంటే నియోజకవర్గం ఏ విధంగా అభివృద్ధి చేసి చూపగలడో భూపాల్ రెడ్డి నిరూపించారని ఆయన అన్నారు. ఇది ఆత్మీయ సభలా లేదని విజయోత్సవ సభలా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, చైర్మెన్లు , వైస్ చైర్మన్లు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు సర్పంచులు, పార్టీ పట్టణ కమిటీలు మండల కమిటీ, పట్టణ వార్డు కమిటీలు, గ్రామ కమిటీలు, అనుబంధ సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

- నియోజకవర్గానికి 14 టేబుల్స్
- ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు
- నిఘా నేస్త్రంలో పటిష్ట భద్రత
- కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో 3న జరిగే ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో నాలుగు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్స్‌తో పాటు కౌంటింగ్‌హాల్స్‌ను ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి పరిశీలించి మాట్లాడారు.కౌంటింగ్ రోజున ప్రతి నియోజకవర్గం హాల్‌లో 14 చొప్పున మొత్తం 56 టేబుల్స్ ఏర్పాటు చేసి ప్రతి టేబుల్‌కు మైక్రోఅబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌విజర్లు,కౌంటింగ్ అసిస్టెంట్లు, పార్టీ ఏజెంట్లతో పాటు సర్వీస్ అందించేందుకు 50 మంది రెవెన్యూ సిబ్బంది ఉంటారని తెలిపారు.కౌంటింగ్ రోజున నిఘానీడలో పటిష్ట భద్రత కల్పిస్తున్నామని తెలిపారు.హుజూర్‌నగర్ 308 పోలింగ్ కేంద్రాలకు 22 రౌండ్స్, కోదాడ 296 పోలింగ్‌కేంద్రాలకు 22 రౌండ్స్, సూర్యాపేటలోని 271 పోలింగ్‌కేంద్రాలకు 20 రౌండ్స్, తుంగతుర్తిలోని 326 పోలింగ్‌కేంద్రాలకు 24 రౌండ్స్ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కోసం హుజూర్‌నగర్ కౌంటింగ్‌హాల్‌కు 4 టేబుల్స్, కోదాడకు 5 టేబుల్స్, సూర్యాపేటకు 6 టేబుల్స్, తుంగతుర్తికి 3 టేబుల్స్ మొత్తం 18 టేబుల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఎప్పటికప్పుడు కౌంటింగ్ వివరాలను పాత్రికేయమిత్రులకు తెలియజేసేందుకు మార్కెట్‌యార్డులో మీడియాసెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఆర్ఓ , అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సూర్యాపేట ఆర్ఓ వీరబ్రహ్మచారి, కోదాడ ఆర్ఓ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ ఆర్ఓ జగదీశ్వర్‌రెడ్డి,తహసీల్దార్లు,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టి.ఎస్ ప్రత్యేక రక్షణ దళం కాస్తా ఆంధ్రప్రదేశ్ పోలీస్ రూమ్ గా పేరు మార్పు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



గత నెల 29వ తేదీ అర్ధరాత్రి ఆంధ్రప్రదేశ్ పోలీసులు దౌర్జన్యంగా నాగార్జునసాగర్ డ్యాం పై ప్రవేశించి భారీ కేడ్లు మరియు కంచె వేసి ఏకపక్ష నిర్ణయాలతో కుడి కాలువకు నీటి విడుదల కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అంతటితో ఆగకుండా గతంలో ఆంధ్ర ప్రాంతం రైటుబ్యాంక్ వైపు ఉన్న గార్డ్ రూమ్ టి.ఎస్ ప్రత్యేక రక్షణ దళం గా ఉన్న రూములను శనివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ పోలీస్ రూమ్ గా పోలీసులు పేరు మార్చడం విశేషం.

మహిళా హింసను నిర్మూలించాలని ర్యాలీ

నవతెలంగాణ-నకిరేకల్



సమాజంలో పెరిగిపోతున్న మహిళా హింసను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చేయూత ను అందించాలని నలోగ్స్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రాపోలు మంజుల కోరారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో మహిళా హింసకు వ్యతిరేకంగా నలోగ్స్ ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజురోజుకు సమాజంలో మహిళ హింస పెరిగిపోతుందన్నారు. దీనివల్ల మహిళలు అన్ని రంగాలలో వెనుకబడి పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మహిళా హింస పెరగకుండా తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుశ్రుత, శ్రీకాంత్, కే సుచరిత, వివిధ హాస్పిటల్ సిబ్బంది వినయ్, హరీష్, శివ, వెంకటలక్ష్మి, పద్మ, జయ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాత



నవతెలంగాణ-రామన్నపేట

విద్యుద్ఘాతంతో గేదె మృత్యువాత పడిన సంఘటన శనివారం మండలంలోని మునిపంపుల గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో జరిగింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు కూనూరు లింగస్వామి గౌడ్‌కు చెందిన బర్రె గడ్డిమేస్తూ తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గడ్డి మేస్తున్నది. ప్రమాదవశాత్తు తీగలు తగలడంతో విద్యుద్ఘాతానికి గురై మృతిచెందింది. గేదె విలువ రూ. 70 వేలు ఉంటుంది. రోజు పాలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. పాలు అమ్ముకునే జీవనం కొనసాగిస్తున్నమని, పాడి గేదె చనిపోవడం జీవనోపాధి కోల్పోయామని రైతు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-పెద్దవూర

నిడమానూరు మండలం సూరేపల్లి గ్రామానికి చెందిన కొండేటి సోమయ్య పేదకుటుంబం.ఆయన కూతురు శోభ వివాహ నిమిత్తం అవసరాలకు శనివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, శ్రీ వైష్ణవి కన్‌స్ట్రక్షన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా సోమయ్య తన కూతురి శుభలగ్న పత్రికను బుసిరెడ్డి పాండురంగారెడ్డికి అందజేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ వైస్‌ఎంపీపీ యడవెల్లిదిలీప్‌రెడ్డి, అబ్దుల్‌కరీం,గాలి నరేందర్‌రెడ్డి, వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన సున్నం లింగమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. శనివారం బిజిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ బచుపల్లి భుజంగరావు, నాయకులు గాదరి లక్ష్మయ్య, తుమ్మల నగేష్ గౌడ్, కందికంటి ఎల్లయ్య తదితరులు ఉన్నారు.



రామలింగయ్యకు నివాళులు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన పెద్దవూర ఎంపీడీఓ కార్యాలయ సబార్డినేటర్ గా పనిచేస్తున్న కూరాకుల రామలింగయ్య శనివారం ఉదయం అనారోగ్యంతో మరణించారు. పెద్దగూడెం నివాసంలో వారి పార్థివదేహాన్ని ఎమ్మెల్సీ కోటిరెడ్డి సందర్శించి, పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసా నుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్నుఅనురాధసుందర్‌రెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్య, చింతపల్లి సర్పంచ్ సుంకిరెడ్డి సంజీవరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ బెడుదూరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, రిక్కల పెద్దఅచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గల శ్రీ సాయి టెక్నో స్కూల్ విద్యార్థులు శనివారం వికలాంగులకు ఆర్థికసాయంతో పాటు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ చిన్నతనం నుండే సహాయం చేయాలని దృక్పథాన్ని పిల్లలకు నేర్పాలనే ఉద్దేశం గొప్పదన్నారు. పాఠశాల కరస్పాండెం ట్‌ప్రిన్సిపాల్ కందాల శ్రీనివాసచారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, సత్యవతి, వరలక్ష్మీ, పుష్పమ్మ, సౌమ్య, మాధవి, అనూష, లావణ్య, ఉమా, విజయలక్ష్మీ, సునీత, కవిత, రవి, రఫీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఈనెల 4న మిర్యాలగూడ మండల సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూకల సరళహన్మంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించ నున్నట్టు ఎంపీడీఓ గారపాటిజ్యోతిలక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి ప్రజాప్రతినిధులతో పాటు ఆయా శాఖలకు చెందిన అధికారులు తమ ప్రగతినివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

నవతెలంగాణ
సూర్యాపేట
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

నేటితో తేలనున్న తుంగతుర్తి గెలుపు

- త్రిముఖపోటీలో నెగ్గేదెవరో?
- ఎక్కడ నలుగురు కలిసినా గెలుపోటములపైనే చర్చ

నవతెలంగాణ-తిరుమలగిరి

పోలింగ్ ముగిసిన నేపథ్యంలో ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు అంచనాలలో మునిగి తేలుతున్నారు. నియోజకవర్గంలో మొత్తంగా పోలైన ఓటింగ్ శాతం ఆధారంగా లెక్కిస్తున్నారు.గెలుపోటముల విషయంలో భేరీజు వేసుకుంటున్నారు. ఓవైపు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న లోపల మాత్రం ఈరోజు వెలువడే ఫలితాలపైనే ఆశలు పెట్టుకుంటున్నారు. నియోజకవర్గంలో హోరాహోరీగా కొనసాగించిన ఎన్నికల ప్రచారం మొదలు పోలింగ్‌కేంద్రానికి వచ్చిన ఓటర్ల తీరుని బట్టి ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడతాయనే అంచనాలతో ఓట్లు లెక్కలేస్తున్నారు.కూడిక తీసివేతలతో



గెలుపు అంతరాన్ని నిర్ణయిస్తున్నారు.అభ్యర్థులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్,బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య ఓటర్ల కోసం హోరాహోరీగా నెలరోజులుగా విరామం లేకుండా కంటిమీద కునుకులేకుండా విస్తృత ప్రచారం చేయసాగారు.బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని పదేండ్లలో చేసిన తీరును, మళ్లీ ఆశీర్వదిస్తే రెట్టింపు అభివృద్ధిని, మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమాలు అందించే విధంగా వివరిస్తూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమంటూ విస్తృతంగా ప్రచారం చేశారు.బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు అందిస్తామని, నిరుద్యోగులు జీవనోపాధి కల్పించడం, గెలిపిస్తే నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ప్రచారం చేశారు. ఎన్నికల పరంగా నియోజకవర్గం నుండి 14 మంది బరిలో ఉండగా ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య ప్రచారం పోటాపోటీగా సాగింది.ఈ క్రమంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామ చంద్రయ్య విస్తృత ప్రచారం కొనసాగించి ఓటర్లను ఆకట్టుకోవడంలో కొద్దిగా వెనకంజలో ఉన్నట్టు రాజకీయ పరిశీలకులు చెబుతుండడం గమనార్హం.

గెలుపోటములపై చర్చ

అభ్యర్థుల గెలుపోటములపై ఎక్కడ చూసినా ప్రజల్లో చర్చ జోరుగా జరుగుతుంది.ఈ నలుగురు కలిసినా రాజకీయ చర్చే కనిపిస్తుంది.ఓవైపు ఈసారి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని,మరోవైపు అభివృద్ధి, సంక్షేమపథకాలే మళ్లీ గెలిపిస్తాయని, కొందరు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, మరికొందరు అధికార పార్టీ మూడోసారి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బెట్టింగులు వేస్తూ చర్చలు జరుపుతున్నారు.

తుంగతుర్తిలో పెరిగిన పోలింగ్

మొత్తంగా 87.63 శాతంగా పోలింగ్ నమోదు 2014లో 74.6 శాతం, 2018 లో 86.33 శాతం మంది మొత్తంగా 2,55,017 లక్షల మంది ఓటర్లకు 2,23,496 లక్షల మంది ఓట్లు వేశారు.

మండలాల వారీగా పోలింగ్ నమోదు

మోత్కూరు మండలం మొత్తం ఓట్లు 26,953. పోలైన ఓట్లు 22,881 ఓట్లు,84.89 శాతంపోలింగ్‌నమోదైంది.అడ్డగూడూరు మండలం మొత్తం ఓట్లు 22,631. పోలైన ఓట్లు 20,036 ఓట్లు 88.53 శాతం పోలింగ్ నమోదైంది.శాలిగౌరారం మండలం మొత్తం ఓట్లు 39,386, పోలైన ఓట్లు 34,240 ఓట్లు 86.93 శాతం నమోదైంది.అర్వపల్లి మండలం మొత్తం ఓట్లు 23,826,పోలైన ఓట్లు 21,453 ఓట్లు 89.60 శాతం నమోదైంది. నూతనకల్ మండలం మొత్తం ఓట్లు 28,135, పోలైన ఓట్లు 24,682 ఓట్లు, 87.70 శాతం పోలయ్యాయి.మద్దిరాల మండలం మొత్తం ఓట్లు 24,665. పోలైన ఓట్లు 21,582. 87.50 శాతం పోలయ్యాయి.తుంగతుర్తి మండలం మొత్తం ఓట్లు 33,397. పోలైన ఓట్లు 29,211. 86.80 శాతం పోలయ్యాయి.నాగారం మండలం మొత్తం 23,691 ఓట్లు, పోలైన ఓట్లు 20,630 ఓట్లు 87.08 శాతం పోలయ్యాయి.తిరుమలగిరి మండలం మొత్తం ఓట్లు 32,333. పోలైన ఓట్లు 28,781.89.01 శాతం పోలయ్యాయి.మొత్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా 2,55,017 ఓటర్లకు గాను 2,23,496 ఓట్లు పోలై 87.63 శాతం ఓటర్లు ఓట్లు వేశారు.

నేటితో తేలనున్న తుంగతుర్తి గెలుపు

నియోజకవర్గంలో 2014, 2018 ఎన్నికల్లోను బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు మధ్య పోరు నువ్వా నేనా అన్నట్టుగా సాగిన విషయం తెలిసిందే.ఈ రెండు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. ఈసారి రసవత్తరంగా జరిగిన ఎన్నికల పోరులో గెలుపు ఎవరిదోనన్న ఉత్కంఠ ప్రజల్లో నెలకొంది.గెలుపు తనదేనని బీఆర్ఎస్‌ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్, గెలుపునాదేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఓట్ల లెక్కింపునకు మూడంచెల భద్రత

- 500 మంది సిబ్బందితో బందోబస్తు
- ఆర్మ్‌సిబ్బంది,సీసీటీవీ కెమెరాల పహారాలో కౌంటింగ్‌కేంద్రాలు
- 144 సెక్షన్ కొనసాగింపు
- ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదు
- బాణాసంచా,డీజేలు నిషేధం
- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆదివారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల లెక్కింపు సందర్భంగా పోలీసు బందోబస్తు రక్షణ వలయాన్ని ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించారు.మూడంచెల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, 500 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తారని, ఆర్మ్ సిబ్బంది,సీసీటీవీ కెమెరాలు పహారా ఉన్నదని, పూర్తిగా బారికేడింగ్ చేశామని ఎస్పీ పేర్కొన్నారు. 144 సెక్షన్ అమలు కొనసాగుతుందని, గుంపులుగా చేరొద్దని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, ఏజంట్లు సహకరించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి (సెక్యూరిటీ వారికి) చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రనికి ప్రవేశం గలదన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్, ఫైర్ వస్తువులు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదని పేర్కొన్నారు.మూడు సెక్టార్స్, మూడు అంచల భద్రత,12 సెక్షన్ల పారామిలిటరీ సిబ్బంది, 50 మంది స్టేట్ అర్మడ్ సిబ్బంది,అడిషనల్ ఎస్పీ ఒకరు, డీఎస్పీలు 4, సీఐలు 14, ఎస్సైలు 40,ఏఎస్సైలు,హెడ్‌కానిస్టేబుల్, పీసీలు,హోంగార్డులు 400 మంది విధులలో ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజేష్, పట్టణ సిఐ రాజశేఖర్, రూరల్ సిఐ అశోక్ రెడ్డి, అర్బై నారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయపూజారికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి ప్రాచీన శివాలయంలో పూజారిగా పనిచేస్తున్న సాంబయ్య ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య ఖర్చుల నిమిత్తం దాత నెమరుగొమ్ముల రాము వారికి రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దుంపల కృష్ణారెడ్డి, శివ స్వాములు నాతి వీరమల్లు,జక్కుల రమేష్, షారాజ్, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.



నేడు తేలనున్న కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థుల భవితవ్యం

నవతెలంగాణ-కోదాదరూరల్

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. నియోజకవర్గంలో 34 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీలో నిలిచారు.వారికి నవంబర్ 30వ తేదీన ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు.అసెంబ్లీ ఎన్నికలు 229 పోలింగ్ స్టేషన్లలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గ పురుష ఓటర్లు 118039 మందికి100966 పురుష ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు.అదేవిధంగా మొత్తం నియోజకవర్గవ్యాప్తంగా స్త్రీ ఓటర్లు 123 500 మంది ఉండగా 105405 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియో జకవర్గ వ్యాప్తంగా మొత్తం 241554 మంది ఓటర్లు ఉండగా 206377 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.నియోజకవర్గంలో 85.44శాతం పోలింగ్ నమోదైంది. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి మధ్య పోటీ నెలకొన్నది.బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, చేసిన అభివృద్ధిని ఆయుధంగా చేసుకుని అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి కాంగ్రెస్ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారెంటీ సంక్షేమపథకాలను ఆయుధంగా చేసుకొన గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.6 గ్యారంటీ పథకాల... లేక సంక్షేమ పథకాల వీటి గురించి నేటి నియోజకవర్గవ్యాప్తంగా చర్చ జరుగుతుంది.కాగా నేడు వారి భవితవ్యం తేలనుంది.

అంజిరెడ్డి మృతి బాధాకరం

నవతెలంగాణ-కోదాదరూరల్



అన్నెం అంజిరెడ్డి మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో అంజిరెడ్డి మృత దేహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. శుక్రవారం అంజిరెడ్డి శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉండడంతో కుటుంబసభ్యులు హుటాహుటిన హైదరాబాద్ తరలించారు. హార్ట్ ఎటాక్ రావడంతో చికిత్స పొందుతూ అంజిరెడ్డి (57) మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటిరామారావు, నాయకులు భాషబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో ఉల్లాసంగా దామన్న

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో జ్యూస్ తాగుతూ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హుషారుగా కనిపించారు.20 రోజుల ఎన్నికల హడావుడి తర్వాత దామన్న పట్టణంలోని రెడ్డి ఐస్ క్యూబ్ షాపులో ఉల్లాసంగా నాయకులు, కార్యకర్తలతో గడిపారు. ఆయన గెలుపు ధీమాతో సందడిగా అందరితో ఆప్యాయంగా పలకరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మనం గెలవడం ఖాయమని కార్యకర్తలతో తన ఆనందాన్ని పంచుకొంటూ జ్యూస్ తీసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు దామోదర్‌రెడ్డిని మెమోంటోతో సత్కరించారు.

అంతుచిక్కని ఓటరు నాడి

- ఆందోళనలో అభ్యర్థులు
- కాంగ్రెస్,బీఆర్ఎస్ మధ్యే ప్రధానపోటీ







నవతెలంగాణ-తుంగతుర్తి

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసినా... ఓటర్ల నాడి మాత్రం ఎవరికీ అంతు చిక్కడం లేదు.ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటినుండి పోలింగ్ వరకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్ల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగి తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు.మందు విందుతో పాటు డబ్బులు పంపిణీ చేశారు.ఓటర్లు కూడా ఏ నాయకుడి మనస్సు నొప్పించకుండా పిలిచిన ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి సమావేశాలలో పాల్గొన్నారు.ఎవరిచ్చినా కాదనకుండా తీసుకున్నారు.ఒకరోజు ఒక పార్టీ జెండాతో ఉంటే మరొక రోజు వేరే పార్టీలో ఉండడంతో అభ్యర్థుల్లో ఆందోళన, నేడు జరిగే కౌంటింగ్ కోసం ఎదురుచూస్తున్నారు.గ్రామాల వారిగా పోలింగ్ వివరాలు తెలుసుకోవడంతో పాటు తమకు ఎంత మేర ఓట్లు పడతాయని ప్రధాన అనుచరుల నుంచి, నిఘా విభాగం నుంచి,సమాచారాన్ని సేకరించి లెక్కలు వేసుకుంటున్నారు.గెలుపోటములపై ఒకవైపు పైకి గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న లోపల మాత్రం భయం ఉంది.

బూత్‌ల వారీగా, గ్రామాలవారీగా అంచనా

ముఖ్యంగా కాంగ్రెస్,బీఆర్ఎస్‌ల అభ్యర్థులు ఏ గ్రామంలో ఏ బూతులో తమ పార్టీకి ఎంత మెజార్టీ వస్తుందనే వివరాలు సేకరిస్తున్నారు. అదేవిధంగా మండలాల వారిగా ఏ మండలంలో అనుకూలంగా ఉంది.. ఏ మండలం ప్రతికూలంగా ఉందనే లెక్కల్లో మునిగితేలుతున్నారు. కార్యకర్తలు సైతం ఎవరు అనుకూలంగా పని చేశారు..ఎవరు కోవర్టులుగా పనిచేశారనేది తెలుసుకుంటున్నారు. గ్రామాలలో రచ్చబండల దగ్గర, టీ స్టాళ్ల దగ్గర, పత్తి చేలల్లో పనులకు వెళ్లేవారు సైతం ఎవరిని పలకరించిన ఎవరు గెలుస్తారనే చర్చనే అధికంగా జరుగుతుంది. మండల నాయకులు, కార్యకర్తలు తమ బంధువులకు, మిత్రులకు ఫోన్లు చేసి మీ ఏరియాలో ఏ పార్టీకి అధికంగా ఓట్లు పడ్డాయి..? ఎవరు గెలుస్తారనే విషయాలను చర్చించుకుంటున్నారు.

గెలుపుపై ఇద్దరు ఎవరి ధీమాలో వారే

గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలే తనను గెలిపిస్తాయని గాదరి కిశోర్‌కుమార్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.కుల, మతాలకు ,రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అందజేశానని, నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి కుటుంబ సభ్యునిగా మెలిగానని, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఎప్పుడూ నాకే అనే ధీమాలో ఉన్నారు.హ్యాట్రిక్ విజయం తనదే అన్న నమ్మకంతో ఉన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దెలు కట్టి బీఆర్ఎస్ బలోపేతం కోసం కృషి చేశానని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటం, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, ప్రభుత్వం మీద,స్థానిక ఎమ్మెల్యే మీద ఉన్న వ్యతిరేకత, స్థానికత తదితర అంశాలు తనకు కలిసొచ్చే అంశంగా భావిస్తూ గెలుపు తనదేనన్న ధీమాతో ఉన్నారు.

అధిక పోలింగ్ 87.64 శాతం ఎవరికి మేలు

తుంగతుర్తి నియోజకవర్గంలో ఎప్పుడు లేనంత 87.64 శాతం పోలింగ్ జరిగింది.నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లు 2,55,017 మంది కాగా 2,23,496 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.అధిక పోలింగ్ శాతం తమకే అనుకూలంగా ఉంటుందని బీఆర్ఎస్, నూతన ఓటర్లు, యువత, నిరుద్యోగుల ఓటు బ్యాంకు తమదేనని కాంగ్రెస్ అంటున్నాయి.

కౌంటింగ్ కోసం ఉత్కంఠతతో ఎదురు చూపులు

ఓటర్ల నాడి అంతు చిక్కకపోవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.అభ్యర్థుల గెలుపోటములపై గ్రామాలలో చర్చలు పెడుతూ బెట్టింగులు కడుతున్నారు. ముందుగానే మందు పార్టీలు ఏర్పాటు చేసుకుంటూ, విజయోత్సవ ర్యాలీల కోసం ఏర్పాటు చేసుకుంటున్నారు.ఏది ఏమైనా నేడు జరిగే కౌంటింగ్ కోసం ఉత్కంఠంగా ఎదురు చూడక తప్పదు.

తుంగతుర్తి నియోజకవర్గం అంటేనే ఫలితాల ఉత్కంఠ

తుంగతుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎప్పుడు ఉత్కంఠనే లేపుతాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అద్దంకి దయాకర్‌పై 2379 ఓట్ల మెజార్టీతో గాదరి కిశోర్‌కుమార్ విజయం సాధించారు.2019లో 1847 ఓట్ల స్వల్ప మెజార్టీతో మళ్లీ విజయం సాధించారు. 2019లో అన్ని ఈవీఎంలు కౌంటింగ్ చేయలేదని నైతిక విజయం తనదేనని అద్దంకి దయాకర్ కేసు వేశారు.24 రౌండ్లలో వచ్చే తుంగతుర్తి ఫలితం చివరికి విడుదల కావడంతో ఎప్పుడూ ఉత్కంఠతే ఉంటుంది.

నెల రోజులపాటు యుద్ధం

- ఛాయితో సేద తీరుతున్న స్నేహబంధం
- ఎన్నికల ఫలితాలపై ముచ్చటించుకుంటున్న మూడు పార్టీల నాయకులు

నవతెలంగాణ - భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరికి ప్రత్యేకమైన పేరు ఉంది. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవడం నెల రోజుల క్రితం అసెంబ్లీ శాసనసభ ఎన్నికలు ప్రకటించడంతో పలువురు స్నేహితులు తమ తమ పార్టీల అభ్యర్థులను గెలిపించుకోవడానికి విరామ ఎరగకుండా ప్రయత్నాలు చేశారు. ఒక అడుగు ముందుకు వేసి వారి వారి విధానాలను అభ్యర్థుల యొక్క వైఫల్యాలను చూపిస్తూ ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకున్నారు. ఈనెల 30వ తేదీన ఎట్టకేలకు పోలింగ్ అయిపోయింది. దీంతో ఊపిరి పీల్చుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు తిరిగి తన స్నేహబంధాన్ని నిలుపుకుంటున్నారు. అందులో భాగంగానే భువనగిరి నియోజకవర్గం బీఆర్ ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కి నీడలాగా ప్రచారం చేసిన రైతు సమన్వయ సమితి కొలుపుల అమరేందర్. బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి గెలుపు కోసం నిద్ర హారాలు మారిన బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ చందా మహేందర్, కాంగ్రెస్ పార్టీ గెలిపే తన లక్ష్యమని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ శనివారం సాయంత్రం కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఉడిపి హోటల్లో ఛాయ్ తాగుతూ పలు రాజకీయ అంశాలు చర్చించుకున్నారు. వీరు ఒకే సమయంలో కౌన్సిలర్ గా ఎన్నికై ఒకరు టిడిపి ఫ్లోర్ లీడర్ కొలుపుల అమరేందర్ గా మరొకరు బీజేపీ ఫ్లోర్ లీడర్ గా చందా మహేందర్, కాంగ్రెస్ చైర్మన్ గా బర్రె జహంగీర్ లు ఎన్నికైన వారే. మున్సిపల్ సమావేశాల్లో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న వారు అప్పటి మున్సిపల్ చైర్మెన్ దోనకొండ వనితను దింపడానికి ఏకమైన వారు. ఈ ముగ్గురు విద్యార్థి దశ నుండే విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్న వ్యక్తులు. పలు అంశాలలో అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ స్థానిక వాస్తవ్యులుగా స్నేహబంధం ఉంది. ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన టీవీ ఛానల్లో బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున కొలుపుల అమరేందర్ హాజరై ప్రసంగిస్తుండగా, మరో ఇద్దరు అడ్డు తగిలిన వారే సీరియస్‌గా విమర్శలు చేసుకున్న వారే. మా అభ్యర్థి గొప్ప వారంటే మా అభ్యర్థి గొప్పవారని చెప్పుకున్నారు. రేపు ఫలితాలపై వాళ్లు చర్చించుకుంటున్నారు. రాజకీయాలను పురస్కరించుకొని ఎన్ని అభిప్రాయ బేధాలు ఉన్నా స్నేహాన్ని మరువద్దని ఈ చిత్రాన్ని చూస్తే మనకు అర్థమవుతుంది.

మరికొద్ది గంటల్లో వెలువడే ఫలితాలపై సర్వత్ర ఆసక్తి

- ఓటర్ నాడిని పసిగట్టని ప్రజాపతినిధులు నాయకులు పోలింగ్ సరళి పై అభ్యర్థులు జనాల్లో చర్చలు



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

రాజకీయ పార్టీలు అభ్యర్థులు భవితవ్యాన్ని నిర్దేశించే కీలకమైన ఎన్నికల క్రతువు ముగిసింది. ఫలితాలు వెలువడమే తరువాయిగా మిగిలింది .మరికొద్ది గంటలలోనే గెలుపు ఓటమి తేలనున్నది. ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల శ్రేణులు సాధారణ ప్రజల్లోనూ ఫలితాలపై ఉత్కంఠ రేకెత్తిస్తుంది మరోపక్క ఇప్పటికే జరిగిన పోలింగ్ సరళి పై చర్చోప చర్చలు జరుగుతున్న పరిస్థితి ఏ గ్రామాలలో వార్డులలో తమకు అధికంగా ఓట్లు పోయాయి ఎక్కడెక్కడ తక్కువ వచ్చే అవకాశం ఉంది ఎక్కడ సమానంగా వచ్చే ఉంటాయి వాటిపై అప్పుడే లెక్కలు వేసుకోవడం ప్రారంభించారు. గ్రామ వార్డు స్థాయిలో నాయకులు శ్రేయోభిలాషులకు ఫోన్ చేసి అక్కడ పోలింగ్ పరిస్థితిలపై ఆరా తీస్తున్నారు. పార్టీ శ్రేణులతో పాటు సాధారణ వ్యక్తులను సైతం అడిగి తెలుసుకోవడం కనిపిస్తుంది అభ్యర్థులతో పాటు సాధారణ పోలింగ్ ప్రక్రియ ముగిసింది ఇంకా ఫలితాలు వెలుగుబడటమే తరువాయిగా మారింది పోలింగ్ ముగిసిన నాటి నుంచి ఫలితాలు వెల్లడయ్యే ఈ సమయంలో పోలింగ్ సరళి పై చర్చోప చర్చలు జరుగుతున్నాయి. ఏ పార్టీ విజయం సాధిస్తుందో ఏ అభ్యర్థికి ఎంత మెజార్టీ వస్తుందో ఏ గ్రామాల్లో తమ పార్టీలకు అధికంగా ఓట్లు పడ్డాయి వేటితో తక్కువగా ఉండే అవకాశం ఉంది తథాతర వాటిపై ఇప్పటికే గ్రామాలలో విశ్లేషణలు సాగుతున్నాయి. మరోపక్క ఇప్పటికే వెల్లడించిన ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పైన ఉత్కంఠ రేకెత్తిస్తుంది ఇందులో ఏది సరైనదో ఏది కాదో తెలియక అయోమయానికి కార్యకర్తలు నాయకులు ఆందోళన గురవుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య టఫ్ ఫైట్‌ఉండటంతో ఇందులో ఎవరు విజేతలు అవుతారో ఓటమి పాలవుతారు తెలియని పరిస్థితి నెలకొంది. మరోపక్క ఫలితాలు వచ్చేంతవరకు అభ్యర్థులు పార్టీల ముఖ్య నాయకులు ఆందోళన కనిపిస్తున్న పరిస్థితి అసలు ఎవరు గెలుస్తారనే దానిపై త్రీవ ఉత్కంఠ నెలకొంది పోచంపల్లి లో రెండు ప్రధాన పార్టీల మధ్యనే ఓరాహూరి పోరు సాగిందని తెలుస్తుంది. భువనగిరి నియోజకవర్గం పోచంపల్లి మండలంలో బి ఆర్ ఎస్. కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ ఉంటుంది. పోచంపల్లి మండలం వ్యాప్తంగా 42,851 ఓట్లు ఉండగా పోలైన ఓట్లు 39వేల729ఓట్లు పోలయ్యాయి. పోచంపల్లి మున్సిపాలిటీ 13 వార్డులలో ఏ వార్డులో ఎక్కువ పడ్డాయో అంచనాలు చర్చోప చర్చలు జరుపుతున్నాం. పరిస్థితి ఆయా గ్రామాలలో ఏ గ్రామంలో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయి అంచనాలు వేసుకుంటున్న పరిస్థితి ప్రతి ఒక్కరు ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందా ఎవరు గెలుస్తున్నారు. ప్రతి ఒక్కరి మదిలో అదే ఆలోచన నూతనంగా ఓటు హక్కు చేసుకున్నవారు యువత నిరుద్యోగులు ఓట్లు ఎక్కడ వేశారు. వారి ఓటు నాడిని పసిగట్టని పరిస్థితి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు పైళ్ల శేఖర్ రెడ్డి గెలుస్తాడని ఎవరి అంచనాలు వారే వేసుకుంటున్న పరిస్థితి . ఎవరు గెలుస్తారనే మరికొద్ది గంటలలో తేలనున్నది.





హుజూర్‌నగర్ అసెంబ్లీస్థానం గెలుపుపై ఎవరి ధీమా వారిదే..!

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్,బీఆర్ఎస్ అభ్యర్థులు నలమాల ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,శానంపూడి సైదిరెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు.మొత్తం 24 మంది పోటీ చేసినప్పటికీ ప్రధానంగా వీరిద్దరి మధ్యే పోటీ నెలకొన్నది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగినప్పటినుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నియోజకవర్గ పరిధిలోని 141 గ్రామపంచాయతీలు విస్తృతంగా పర్యటించి తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించుకుంటూ ఓట్లనుఅభ్యర్థించారు అదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతంలో తన నియోజకవర్గ పరిధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించుకుంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి కుంభకోణాలను ప్రజలకు తెలియజేసుకుంటూ ఈసారి తమకే ఓటు వేయాలని ప్రజలను కోరారు.ఇరువురు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు.వీరిద్దరు కూడా ఎవరికి వారే 50,000 మెజార్టీతో గెలుపొందామని ధీమా వ్యక్తం చేశారు.గతంలో 2009లో 2014,2019లో ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపొందారు.2019లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేసిన అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో మొత్తం పద్మావతిపై బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపొందారు.తిరిగి నియోజకవర్గంపై పట్టు సాధించాలని ఎంపీ అభ్యర్థిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో దిగారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తనకు ప్రభుత్వంలో కీలకమైన పదవి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యలు పరిష్కరించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానంటూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి నాయకులు చేరడంతో ఏం జరుగుతుందన్న ఉత్కంఠ నెలకొంది.ఎవరికి వారే ఆయా పార్టీల నాయకులు తమ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ నియోజకవర్గంలో ఓటర్ల నాడి ప్రధానంగా కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు అంచనా వేసే అవకాశం లేకుండా పోయింది. ఓటర్లు బయటికి ఏ పార్టీకి ఓటు వేస్తామని తెలియజేయకుండానే సైలెంట్‌గా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.దీంతో ఆయా గ్రామాలలో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయన్నవిషయంపై లెక్కలు వేసుకుంటూ కూడికలు తీసివేతల్లో మునిగిపోయారు. ఎవరు గెలుపొందినప్పటికీ ప్రధానంగా పది నుండి 15 వేల లోపే అని ఓటర్లు నాయకులు విశ్లేషించుకుంటున్నారు.ఈవీఎంలో నిక్షిప్తమైన వీరి భవితవ్యం ఆదివారం బయటపడనుంది.

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

- కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కౌంటింగ్‌కు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.శనివారం ఏర్పాట్లపై ఆయన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, ఆదనవు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంకలతో కలిసి మాట్లాడారు.నాలుగు నియోజక వర్గాల కౌంటింగ్ హాల్స్ నందు 14 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే మరో 12 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ సంబంధిత పరిశీలకుల సమక్షంలో జరుగుతుందని అన్నారు. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు తో ప్రారంభం ఉంటుందని తదుపరి ఉదయం 8.30 కి ఈవీఎంల లెక్కింపు జరుగుతుందన్నారు.కౌంటింగ్‌కేంద్రాల్లో సెల్‌ఫోన్‌కు అనుమతి లేదని ఆదిశగా అందరూ సహకరించాలన్నారు.కౌంటింగ్ హాల్స్‌లో సంబంధిత అధికారులు ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు వెళ్లాలని అనుమతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేక తర్ఫీదు ఇచ్చామని విధుల నిర్వహణ సిబ్బంది అందరు ఉదయం 6.00 గంటలకు హాజరు కావాలని, 6.30 గం. లకు కౌంటింగ్ ఎజెంట్లు వస్తారని, పోస్టల్ బ్యాలెట్ 8.00 గం. లకు మొదలవుతుందని అలాగే 8.30 గం. లకు ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సరిపడా సిబ్బంది, రూట్లు, లోపల గ్యాలరీలు, పోస్టల్ బ్యాలెట్ , వీవీపాట్స్ విభాగాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కౌంటింగ్ రోజున గెలిచిన అభ్యర్థుల ర్యాలీలు చేపట్టరాదన్నారు.మరుసటి రోజున ర్యాలీలు అనునమతులు తీసుకోవాలన్నారు.. జిల్లాలో నాలుగు నియోజక వర్గాల వారీగా హుజూర్ నగర్ 214012 మంది , కోదాడ 206676 మంది, సూర్యాపేట 203624 మంది అలాగే 223496 మంది మొత్తం 847808 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. 3న జిల్లా అంతట మద్యం దుకాణాలు పూర్తి బంద్ ఉంటాయని ఎక్సైజ్ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందనిన్నారు.అలాగే 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ 5 వరకు అమలులో ఉంటుందని ఉల్లంఘనలు జరిగితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో పట్టుకున్న 6 కేసులకు సంబంధించిన నగదు రూ.12.97లక్షలు సదరు బాధితులు ఆధారాలు తెస్తే సత్వరమే అందిస్తామ న్నారు. కౌంటింగ్ రోజున ర్యాలీలు నిర్వహణ చేపట్టారాదని ఈ సందర్భంగా తెలిపారు.ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కి పటిష్ఠ భద్రత కల్పించామ న్నారు. కౌంటింగ్‌కు కూడా కట్టుదిట్టమైన భద్ర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 55 కేసులు నమోదు చేశామన్నారు.జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉంటుందని అలాగే రూ. 11 కోట్లు సీజ్ చేశామని అన్నారు. జిల్లాలో 3500 మంది పోలీసులు ఎన్నికల విధుల్లో ఉన్నారని సి.సి. కెమెరాల ఫుటేజీని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని కౌంటింగ్ రోజున ర్యాలీలు నిర్వహించ వద్దని, మరుసటి రోజున ర్యాలీలకు అనుమతులు తీసుకోవాలన్నారు. పోలింగ్‌ను ప్రజలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు సహకారం ఎంతో ఉందని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎం సీసీ నోడల్ అధికారి సతీష్‌కుమార్,డీపీఆర్‌ఓవ రమేశ్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబసభ్యులతో సరదాగా గడిపిన సంకినేని



నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికలు పూర్తి కావడంతో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. పట్టణంలోని సెవెన్‌స్టార్ హోటల్‌లో సంకినేని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అందరూ సంతోషంగా గడిపారు.నెల రోజులపాటు తీరిక లేకుండా ఎన్నికల ప్రచారంలో గడిపిన సంకినేని వెంకటేశ్వరరావు ప్రశాంతంగా ఆయన కుటుంబ సభ్యులందరితో కలిసి సరదాగా ముచ్చటించారు.ముఖ్యంగా సంకినేని వెంకటేశ్వరరావు సోదరులు సంకినేని కృష్ణారావు, సంకినేని రవీందర్‌రావు, సంకినేని వెంకటేశ్వర్‌రావు కుమారులు అరుణ్, వరుణ్, కృష్ణారావు కుమారుడు- కోడలు ప్రదీప్ అనూష లు, సంకినేని వెంకటేశ్వరరావు భార్య లక్ష్మి కోడళు ళ్ళ సుష్మ ,అనూష లు హేమలత, స్వరూప , విజయలక్ష్మి రవీందర్‌రావు సంకినేని వెంకటేశ్వరరావు గెలుపు కోసం సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డులలో కలియదిరిగి ఓట్లను అభ్యర్థించారు.వీరితో పాటుగా అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు సోదరి కుమారులు చాణిక్య, డాక్టర్ సందీప్, సంకినేని గెలుపు కోసం వారి ఉద్యోగాలకు సెలవులు పెట్టుకుని సూర్యాపేటకు వచ్చారు. సంకినేని కృష్ణారావు కూతురు అల్లుడు ప్రగతి, శ్రీపత్ వీరు వైద్యవృత్తి నిర్వహిస్తున్నారు. మీరు కూడా వాళ్ళ వృత్తికి సెలవులు పెట్టుకుని సూర్యాపేటకు వచ్చి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. సంకినేని వెంకటేశ్వరరావు సోదరుడి కుమార్తెలు సింధు, మానస ప్రచారం నిర్వహించారు. సంకినేని కృష్ణారావు కుమార్తెలు, అల్లుళ్ళు ప్రణీత ప్రదీప్‌రావు, ప్రగతి శ్రీపత్‌రావు ఎన్నికల ప్రచారంలో పాల్గొని సంకినేని గెలుపు కోసం భాగస్వాములయ్యారు.రెండు నెలల పాటు ఎన్నికలలో బిజీబిజీగా మారిన బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరావు ఉమ్మడి కుటుంబ సభ్యులతో హోటల్‌లో సరదాగా గడిపారు.సంకినేని గెలుపు కోసం ప్రచారంలో ఉమ్మడి కుటుంబంతో పాటు బంధుమిత్రులు పనిచేశారు.

అందరికీ ఆదర్శం.. ఆ అన్నదమ్ములు..

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నవంబర్ 3 నుంచి ఎన్నికల జరిగిన నవంబర్ 30 వరకు బీజేపీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేశ్వర్‌రావు కుటుంబ సభ్యుల్ని పక్కనపెట్టి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సూర్యాపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో, కుటుంబసభ్యులతో కనీసం గంట సమయం కూడా గడప లేనంతగా బిజీబిజీగా మారిపోయారు.సంకినేని చిన్న కుమారుడు సంకినేని వరుణ్‌రావుకు మూడు సంవత్సరాలు ఉన్న ఇద్దరు చిన్నారులు ఉన్నారు.ఈ చిన్నారులకు తాత (సంకినేని వెంకటేశ్వరరావు) అంటే అమితమైన ప్రేమ. ఏమాత్రం సమయం దొరికిన ఆ చిన్నారులతో సంకినేని వెంకటేశ్వర్‌రావు సరదాగా గడిపేవారు. సంకినేని ఇంట్లో ఉంటే ఆ చిన్నారులు తల్లిదండ్రులు దగ్గర కంటే వెంకటేశ్వరరావు దగ్గరనే ఉండేవారు.తాత చెప్పే కబుర్లు వింటూ ఆనందం, కేరింతలతో, సంతోషంగా గడుపుతారు.ఎన్నికలు నోటిఫికేషన్ రావడంతో ఆ చిన్నారులతో గడపడానికి సంకినేనికి సమయం లేకుండా పోయింది. ఒకవైపు ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించడం, మరోవైపు కుటుంబసభ్యులకు సమయం కూడా కేటాయించడం లేదని బాధ ఉన్నప్పటికీ వెంకటేశ్వరరావు ఎన్నికలలో గెలవాలని గురి పెట్టుకొని గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ఘట్టం ముగియడంతో సంకినేని కుటుంబసభ్యులతో సంతోషంగా గడిపారు.ఈ సందర్భంగా ఆయన గెలుపుపై ధీమాతో కనిపించారు.



ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అమలుకోసం 4న చలో ఢిల్లీ

- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

నవతెలంగాణ-భువనగిరి

రాజ్యాంగము, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణకు , ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 4 వ తేదీన నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కౌన్సిల్ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైనా దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ వారి దరిచేలా లేదని వారు ఆవేదన వెలిబుచ్చారు. తిరోగమన భావజాలం కలిగిన బీజేపీనేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రాజ్యాంగ హక్కుల పైన దాడి తీవ్రతం చేసిందని అన్నారు. రాజ్యాంగానికి గుండెకాయ లాంటి ప్రజాస్వామ్యం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగ ప్రవేశిక నుండి తొలగించి పౌరుల ప్రజాతంత్ర హక్కులపై ఉక్కు పాదం మోపిందని నర్సింహ్మా విమర్శించారు. రిజర్వేషన్లు, సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తూ భారత రాజ్యాంగ స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలనే కుట్ర కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తుందన్నారు. జనాభా దామాష ప్రకారం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చు పెట్టే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ఎత్తివేసారన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారని దీనిని దళితులు, గిరిజనులు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, బొల్లెపల్లి కిషన్, సిలివేరి ఎల్లయ్య, బొడ్డు కిషన్, నాయకులు కృష్ణ , పరమేష్, లక్ష్మీనారాయణ, బాలయ్య ఊశయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.



ఓడినా..గెలిచినా ప్రజాపక్షమే

- ఓటేసిన ఓటర్లకు కృతజ్ఞతలు
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

కోదాడరూరల్:నియోజకవర్గంలో ఓడినా..గెలిచినా ప్రజల పక్షాన ఉంటానని సీపీఐ(ఎం)ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లిసైదులు అన్నారు.శనివారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలో అనేక ప్రజాసమస్యలు ఉన్నాయని,వాటి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తానని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అనేక సమస్యలను,విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లామన్నారు.నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు పార్టీని, ఎర్రజెండాను ఆదరించారన్నారు.తన గెలుపు కోసం పనిచేసిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులకు పార్టీ సభ్యులకు,కళాకారులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు, ఎన్నికల సందర్భంగా సహకరించిన ఎన్నికల అధికారులకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.నేడు రాబోయే ప్రజాతీర్పును గౌరవిస్తానని,భవిష్యత్‌లో ప్రజల మనస్సులను గెలుచు కుంటానని తెలిపారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు, ప్రజాసంఘాల నాయకులు షేక్‌సైదా, బచ్చలకూర స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.



16, 17వ తేదీల్లో ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాలు

- ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సాహితీవేత్తలు

సూర్యాపేట:శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 16,17వ తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బుద్దల కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించే తెలుగు సాహిత్య కళాఉత్సవాలను విజయవంతం చేయాలని మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ పిలుపునిచ్చారు.శనివారం స్థానిక సుధాబ్యాంకు ఆడిటోరియంలో ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.కళాకారులను ప్రోత్సహించేందుకు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 30 గంటల 30 నిమిషాల 30 సెకండ్ల నాన్‌స్టాప్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇలాంటి కార్యక్రమాలు కవులను కళాకారులను ప్రోత్సహించేందుకు ఉపయోగపడతాయన్నారు. కళావేదిక జాతీయ కొల్లి రమావతి, జాతీయ చైర్మన్ కత్తిముండ ప్రతాప్ నిర్వహించే వివిధ సకల కళాప్రదర్శనలను కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు పోతుగంటి వీరాచారి, కవి, రచయిత హమీద్‌ఖాన్, సింగర్ దాచేపల్లి లక్ష్మీ ప్రముఖ కార్టూనిస్టులు పల్లె మణిబాబు, ఆనంద్, దైద వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

వేముల గెలుపు సకల జనుల ఆకాంక్ష

వేముల నిస్వార్ధ ప్రజా సేవకుడు
స్థానిక జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం గెలుపును నియోజకవర్గ సకల జనుల ఆకాంక్ష అని, అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని స్థానిక జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఆమె స్థానిక ఎన్నికలతో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ సరళిని పరిశీలించిన, ఏ ఓటర్ ను మందలించిన చెయ్యి గుర్తుకే ఓటు వేశామని, కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఇంటింటికి వచ్చి మనో ధైర్యం కల్పించారని అలాంటి ప్రజా సేవకుడు ఎమ్మెల్యేగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు. వేముల వీరేశం నిజమైన, నిక్కారసైనా ప్రజా సేవకుడని, ఆయనపై పత్యర్థి అభ్యర్థి ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన నియోజకవర్గ ప్రజలు నమ్మడం లేదని, పైగా పత్యర్థి అభ్యర్థి పైనే విమర్శలు చేస్తున్నారని ఆమె తెలిపారు. మంచి వ్యక్తిత్వం, సేవా దృక్పథం ఉన్న వేముల వీరేశం మాజీ ఎమ్మెల్యే గా ఉన్న ప్రజాసేవలోని నిమగ్నమయ్యారన్నారు. కరోనా సమయంలో కరోనా భారిన పడిన వారి ఇండ్లలోకి వెళ్లి



పౌష్టికాహారపదార్థాల కిట్టును అందించడంతోపాటు వారికి మనోధైర్యాన్ని కల్పించారని, ఉద్దీపన ఫౌండేషన్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల విద్యను సొంత ఖర్చులతో వాలంటరీలను ఏర్పాటు చేసి అందించడం, అనేక సాఫ్ట్వేర్ కంపెనీలను నియోజకవర్గ కేంద్రానికి రప్పించి ఉద్యోగ మేళాలు సైతం నిర్వహించారని ఆమె తెలిపారు. మాజీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఆయన అభిమానులు, అనుచరులు ఆయనను విడిచి పోలేదని, ఆయన చేసే సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటూ ఆయన వెన్నంటే ఉండడం విశేషమని ఆమె తెలిపారు. ఆయన గెలుపు కోసం ఎన్నికల్లో అంకుటిత దీక్షతో నిద్రాహారాలు మాని పనిచేశారని ఆమె తెలిపారు. వేముల వీరేశం గెలుపు తధ్యమని ఎవరికి అనుమానం అక్కర్లేదని ఆమె తెలిపారు.

ప్రధానపార్టీ అభ్యర్థులందరిలోనూ ఆనందం



నవతెలంగాణ-బొమ్మలరామరం

అంతట ఎన్నికల కౌంటింగ్ టెన్షన్ మొదలయింది. గురువారం వరకు ఎన్నికల ప్రచారం పోలింగ్ టెన్షన్ తో తీరాక లేకుండా కాలం గడిపిన ప్రధాన పార్టీల అభ్యర్థులకు ప్రస్తుతం ఫలితాల గుబులు గుండెల్లో రైలు పరిగెత్తుస్తోంది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన సమయం నుంచి అభ్యర్థులు అనుచరులు,పార్టీ శ్రేణులు ఓటింగ్ శాతం. అందులో తమకు దక్కిన ఓటు సంఖ్యపై చర్యలు ప్రారంభించారు.ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి గొంగడి సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య, బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్, నివాస గృహాల వద్ద శనివారం సందడి కనిపించింది.పార్టీ శ్రేణులు తమ తమ బూత్ లలో జరిగిన పోలింగ్ సరళి, నమోదైన ఓటు తదితర అంశాలను పరిగణంలోకి తీసుకొని అందులో తమకు దక్కే ఓటు వివరాలను పార్టీ అభ్యర్థులకు వివరించారు.అభ్యర్థులకు సన్మానాల మీద సన్మానం చేస్తున్నారు, ఏక్కడ కలవకపోతే,ఏమంటారో ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడ్డామని వారి గృహాల వద్ద బడే బడే నాయకులు సందడిచేస్తున్నారు.అనుచరులు పార్టీ శ్రేణుల వద్ద ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపు ధీమను వ్యక్తం చేస్తున్నప్పటికీ లోలోపల మాత్రం ఆందోళన చెందుతున్నారు. శ్రేణులు ముందు ధీమాగా వ్యవహరిస్తున్న అభ్యర్థులు లోలోన మాత్రం ఓటర్లు అనుసరించిన తీరు అంచనా వేసుకోలేక బెబెలు పెడుతున్నారు. ఏ ఓటర్ ఎవరిని ఆదరించేరో తెలియక తలలు పట్టుకుంటున్నారు.లెక్కలు వేసుకుంటూ ఆందోళన చెందుతున్నారు.ఏ అభ్యర్థులు గట్టెక్కడం ఖాయమన్న అభిప్రాయం అందరిని వ్యక్తం అవుతోంది.

ఘనంగా హజరత్ లాల్ షా వలి బాబా గంధం ఊరేగింపు

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని దర్గా హజరత్ లాల్ షా వలి బాబ రహెమతుల్లా అలై దర్గా గంధం ఊరేగింపు భక్తి శ్రద్ధలతోనాతె షరీఫ్ పరిస్తూ ఫఖీర్ ల విన్యాసాల నడుమ ఘనంగా స్థానిక ఇస్లాంపూర మసీదు నుండి మొదలుకొని పోస్ట్ ఆఫీస్ సమద్ చౌరస్తా మీదుగా దర్గా వరకు కొనసాగింది. గంధం అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు దువా చేయడం జరిగింది.అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా ముతవల్లి వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి భువనగిరి జిల్లా అఫీషియల్ మెంబర్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా లాల్ షా వలి బాబా దర్గా గంధం ఎంతో భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే లాల్ షా వలి బాబా ఆశీస్సులు భువనగిరి పట్టణ ప్రజలపై ఉండాలని కోరారు.అలాగే లాల్ షా వలి బాబా దర్గా గంధం ఎంతో భక్తి శ్రద్దలతో కుల మతాలకు అతీతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.దర్గా వద్ద ఎటువంటి కోరికలు కోరుకున్న వెంటనే అవి నెరవేరుతాయని అన్నారు.గంధం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే భువనగిరి పట్టణం లో ఉర్సు ఉత్సవాలు మొదలైన నాటి నుండి భువనగిరి పట్టణ పోలీసులు మున్సిపాలిటీ సిబ్బంది తమ సహకారాలు అందించారని వారికి ప్రత్యేక ధన్యవా దములు తెలిపారు.ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు అహ్మద్ జమాల్ షరీఫ్ , సురేష్ చంద్ ఫూల్ చంద్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

తప్పు చేసిన కలెక్టర్లు జైలుకెళ్లడం అనివార్యం
మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి స్పష్టం

నవతెలంగాణ-రాజాపేట



అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుపొంది అధికార ంలోకి రావడం ఖాయమని, తప్పు చేసిన కలెక్టర్లు జైలుకెళ్లడం తప్పదని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మైనంపల్లిహను మంతరావు స్పష్టం చేశారు. శనివారం ఆయన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. అసైన్డ్ భూములకు పాసుపుస్తకాలు సృష్టించి బినామీ పేర్లతో టిఆర్ఎస్ పార్టీ నేతల ఆదేశాల మేరకు కలెక్టర్లు పొరపాట్లు చేశారని వారు తప్పకుండా జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులు పొందేందుకు యాదగిరిగుట్టకు వచ్చినట్లు, ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నట్లు చెప్పారు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతూ వచ్చిందని ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలోగా సేవ చేసిన వారిని ప్రజలు గుర్తించేలా డబ్బులతో ఓట్లు కొనాల అనే విధానానికి స్వస్తి పలికేలా కాంగ్రెస్ పార్టీ పూర్తి చర్యలు తీసుకొనుందన్నారు. ప్రస్తుత జరిగిన ఎన్నికలు డబ్బున్న వారికి న్యాయానికి మధ్య జరిగిన పోరాటమని చివరకు న్యాయమే గెలవనుందన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ డెబ్బై సీట్లకు పైగా గెలుచుకోనిందని ఆయన జోష్యం చెప్పారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకున్న అనంతరం వేద ఆశీర్వాచన మంటపంలో అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. యాదగిరిగుట్టకు మైనంపల్లి వచ్చిన సందర్భంగా యాదగిరిగుట్ట మాజీ ఉపసర్పంచి గుండ్లపల్లి భరత్ గౌడ్ స్వాగతం పలికారు.

గొంగిడి మహేందర్ రెడ్డి పై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి ఛైర్మన్ గొంగిడి. మహేందర్ రెడ్డి ఎలక్షన్ సందర్భంగా ,బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి. సునీత ఏజెంట్గా, మండలంలోని కొలను పాక గ్రామంలో పోలింగ్ బూతు వద్దకు వెళ్తుంటే ,కాంగ్రెస్ చెందిన 30 మంది వ్యక్తులు రాళ్లతో దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని , తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, గంగుల. శ్రీనివాస్ అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.బి ఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులుగా, గత నాలుగు పర్యాయాలు శాసనసభ ఎన్నికలలో అనేక మంది ఎమ్మెల్యేల వద్ద ఏజెంట్గా పని చేశారని, ఎన్నికల ఏజెంట్గా అన్ని అనుమతులు ఉన్నాయని, గుర్తింపు పత్రాలను చూపించినప్పటికీ, కాంగ్రెస్కు చెందిన కార్యకర్తలుకావాలని బీభత్సం సృష్టించారన్నారు. పోలీస్ వారి అనుమతితో పోలింగ్ బూతు లోపలికి వెళ్తుండగా, ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది దాడి యత్నం చేశారని, కారు అద్దాలు పగలగొట్టారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడలేని విధంగా, దాడి యత్నానికి పాల్పడడం సరికాదన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రశాంత వాతావరణంలో ఆలేర్ నియోజకవర్గ రాజకీయాలు నడుస్తున్నాయని చెప్పారు. గుండాయిజాన్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులు ఎమ్మెల్యే అయితే ఏ విధంగా ఉంటుందో ప్రజలు ఆలోచించాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలకు పాల్పడిన బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి. సునీత తెలుగు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ ఛైర్మన్ మొగల గాని.మల్లేశం, మదనపల్లి సర్పంచి, కోటగిరి. పండరి, నాయకులు నీలా రామన్న, మామిడాల. భాను, వెంకట పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రైలు నుండి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన, వంగపల్లి, అలేరు రైల్వేస్టేషన్లలో కిలోమీటర్ నెంబర్ 256/26-28 ల వద్ద చేసుకుంది. భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం దిగువ లైన్ రైలు పట్టాలపై ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు దాదాపు 35 సంవత్సరాలు గల వ్యక్తి, గుర్తు తెలియని రైలులో నుండి కింద పడి మరణించడని పేర్కొన్నారు. అతని ఒంటి పై బల్క్ మెరున్ రంగు షర్టు, నలుపు రంగు జీన్ పాయింట్ కలిగి ఉన్నాడన్నారు. కుడి వైపు పొట్టపై పుట్టుమచ్చ ఉందని, ఆచూకీ కొరకు ప్రభుత్వసుపత్రి భువగిరి మర్చరి గది యందు భద్రపర్చమని తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు 98482221-8712568454 లకు సంచారం అందించాలని కోరారు.

చికిత్సకు వెళుతూ రైలులో యువతీ మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్


కాజీపేట నుండి సికింద్రాబాద్ వైపు పుష్పుల్ ట్రైన్లో శనివారం చికిత్స కోసం వెళుతున్న ప్రయాణికురాలు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. భువనగిరి రైల్వే డివిజన్ హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం, రామ్ పేట గ్రామానికి చెందిన, గొల్ల బోయిన. శ్రీ చందన వయసు 23 సంవత్సరాలు డయాలసిస్ పేషెంట్ మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్కు తీసుకు వెళుండగా మార్గమధ్యలో అస్వస్థకు గురైనట్లు తెలిపారు. ఆలేరు రైల్వే స్టేషన్లో డయాలసిస్ పేషెంట్ దించగా 108 సిబ్బందికి సమాచారం అందించగా, సిబ్బంది వచ్చి పేషెంట్ ఇప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే వారి బంధువులు పోలీసులకు సమాచారం అందించకుండా మృతదేహాన్ని ఇంటికి తరలించారని, స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్ ద్వారా సమాచారం రైల్వే పోలీసులకు అందడంతో ,వారి యొక్క గ్రామం రాంపూర్ వెళ్లి, బంధువులను ఒప్పించి, ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ

నల్లగొండ రీజియన్

ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

అంతేలేని సొరంగం కథ...



- ఎన్నికల నినాదం లో ఎస్ఎల్బీసీ
- దశాబ్దాలకొద్దీ ఎస్ ఎల్ బి సి పూర్తి చేస్తామని ఎన్నికలలో వాగ్దానాలు
- కట్టమీద కుర్చీ వేసుకొని కట్టిస్తున్న కేసీఆర్
- కాంగ్రెస్ కోర్టుకు వెళ్లడం వల్లే ఆలస్యం
- ఒకరి పై ఒకరు ఆరోపణలతో కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు

నవతెలంగాణ -దేవరకొండ

మూడు పర్యాయాల ఎన్నికలలో ఎస్ ఎల్ బి సి హామీ నిర్లక్ష్యానికి గురైంది .ప్రతి ఎన్నికలలో ఎస్ఎల్బీసీ బూచిగా చూపిస్తూ నినాదంగా మారింది .దశాబ్దాల కొద్దీ ఎస్ఎల్బీసీ పూర్తి చేస్తామని ఎన్నికలలో వాగ్దానాలు చేశారు. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలలో కట్టమీద కుర్చీ వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేస్తానని కేసీఆర్ హామీ ఇచ్చారని కాంగ్రెస్ , ప్రాజెక్టుల నిర్మాణంలో కాంగ్రెస్ కోర్టుకు వెళ్లడం వల్ల జాప్యం జరిగిందని గత నెల 31న ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండ లో జరిగిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ కాంగ్రెస్ పై ఆరోపణలు చేశారు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ ఎస్ఎల్బీసీపై నిర్లక్ష్యం చేస్తున్నారు. మళ్లీ ఎన్నికలు రావడంతో ఎస్ఎల్బీసీ పనులను పూర్తి చేస్తామంటూ ఒకరికి ఒకరు పోటీపడుతూ వాగ్దానాలు చేశారు.శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని చెప్పిన పాలకుల మాటలు నీటి మూటలుగా మారాయి.1983 లో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును ఎత్తిపోతల, సొరంగమా అంటూ ఏండ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు .నిర్ణీత వ్యవధిలోగా ప్రాజెక్టు పూర్తవుతుంది .నిర్మాణ వ్యయం పెరగదు. ఈ పీసీ పద్ధతిలో గుతే దారుతో ఒప్పందం చేసుకున్నాం. 2004లో జల యజ్ఞం ప్రారంభం సందర్భంగా అప్పటి ప్రభుత్వం చెప్పిన మాటలివి.

అప్పటి మాటలు అలా ఉన్న వాస్తవంలో శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ఎస్ఎల్బీసీ సొరంగం పనుల పురోగతి మరి దయనీయంగా ఉంది. ఒప్పందం ప్రకారం 2009 నాటికి పూర్తి కావలసి ఉన్న ఇప్పటికీ కాలేదు .ఎప్పటికవుతుందో కూడా చెప్పలేని పరిస్థితి. గడువు మీద గడువులు పొడిగిస్తూ కాలయాపన చేస్తున్నారు .ప్రాజెక్టు పనులకు సరిపడు నిధులు ,సమీక్షలు నిర్వహించకపోవడం వల్ల ,దశాబ్దం క్రితమే పూర్తి కావలసి ఉన్న తీవ్ర జాప్యం జరుగుతుంది. విద్యుత్తు బిల్లులు కూడా కట్టలేని పరిస్థితి. రెండేళ్లుగా నిలిచిపోయిన పనులు 6 నెలల క్రితం పనులు ప్రారంభమయ్యాయి.2023 ఆఖరి నాటికి పూర్తి చేస్తామని గుత్తేదారు చెప్పిన మాటలు. ప్రస్తుత పరిస్థితి చూస్తే 2025 నాటికి కూడా పూర్తి కావడం కష్టమేనని ఇంజనీరింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి.మరోవైపు రూ.1925 కోట్లతో చేపట్టిన ఈ పని విలువ ఇప్పటికే రూ.3075 కోట్లకు చేరింది.

30 టీఎంసీల నీటిని మళ్లించాలని..

ఎస్ ఎల్ బి సి ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 35 మండలాలకు తాగునీరు, 3 లక్షల ఎకరాలకు సాగునీటికోసం 30 టీఎంసీల నీటిని మళ్లించేందుకు శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనులు దశాబ్దన్నర కాలంగా సాగుతూనే ఉన్నాయి. శ్రీశైలం ఎడమ గట్టు దోమల పెంట నుంచి ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి వరకు దాదాపు 43 కిలోమీటర్ల సొరంగం ద్వారా నీటిని తరలించి, చందంపేట మండలం నక్కల గండి వద్ద7.25 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న నక్కలగండి ప్రాజెక్టును నింపాలనేది అప్పటి వైఎస్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం. 2005 ఆగస్టు 25న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జయప్రకాష్ అసోసియేట్స్ తో ఒప్పందం చేసుకుంది. ఈపిసి పద్ధతిలో చేపట్టాలని నిర్ణయించారు. రెండు సొరంగం మార్గాలను తవ్వి లైనింగ్ పనులు చేయాల్సి ఉండగా, అది వన్యప్రాణి సంరక్షణ ప్రాంతంలో ఉన్నందున టన్నెల్ బోరింగ్ మిషన్ (టిబిఎమ్) ద్వారా ఒప్పందం జరిగింది. 2009లో శ్రీశైలానికి వచ్చిన భారీ వరద సహా అడుగడుగునా ఈ పనులకు అవరోధాలు ఎదురవుతున్నాయి.

మొదటి సొరంగం

శ్రీశైలం నుంచి నీటిని మళ్లించేందుకు హెడ్ రెగ్యులేటర్ నిర్మించి 43.930 కిలోమీటర్ల సొరంగ మార్గం త్రవ్వి లైనింగ్ చేయాలి. శ్రీశైలం నుంచి నీటిని తీసుకునే వైపు నుంచి 14. 040 కిలోమీటర్ల దూరం పని పూర్తయింది .2009లో శ్రీశైలంకి భారీ వరద వచ్చినప్పుడు నీట మునిగింది. నీటిని తోడి తిరిగి పని ప్రారంభించారు. 2019 డిసెంబర్ నుంచి తిరిగి ఈ పని మళ్లీ ఆగిపోయింది. ఇందులోకి వచ్చిన మట్టి, ఇతర పనికి అడ్డంకి గా మారడంతో దీన్ని తొలగించి పని ప్రారంభించారు .నీటిని బయటకు వదిలే వైపు అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి వద్ద సొరంగం 19.314 కిలోమీటర్లు త్రవ్వకం లైనింగ్ పూర్తయింది. అయితే టిబిఎమ్ యంత్రానికి సంబంధించిన ప్రధాన బేరింగ్ చెడిపోవడంతో 2018 మే నుంచి ఈ పని ఆగిపోయింది .ఈ బేరింగ్ విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న తరువాత అవసరమైన డబ్బు కట్టక చెన్నై ఎయిర్ పోర్టు లోనే పది నెలలు ఉండిపోయింది .చివరకు తెచ్చారు. గత సంవత్సరంలో బేరింగ్ అమర్చి ఈ మధ్యకాలంలో పనులు కొనసాగుతున్నాయి. ఈ సొరంగ మార్గంలో 9.5 కిలోమీటర్ల దూరం ఇంకా తవ్వాల్సి ఉంది.

రెండవ సొరంగం ......

చందంపేట మండలం తే ల్ దేవరపల్లి గ్రామ సమీపం నుండి నేరేడు గొమ్ము మండల కేంద్రానికి 7.130 కిలోమీటర్ల దూరం తవ్వాల్సి ఉండగా, ఆ సొరంగం మార్గం పని పూర్తయింది .లైనింగ్ 4 కిలోమీటర్లు పూర్తవగా3.130 కిలో మీటర్ ఇంకా చేయాల్సి ఉంది.

నాలుగు సార్లు గడువు పెంపు

2009 నాటికి పనులు పూర్తి కాకపోవడంతో 2014 డిసెంబర్ 31 వరకు గడువు పొడిగించారు. రెండవసారి 2018 ఆగస్టు వరకు, మూడోసారి 2019 నవంబర్ వరకు, నాలుగవసారి 2021 డిసెంబరు వరకు పొడిగించారు .అన్ని సవ్యంగా జరిగితే 2023 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని 4వసారి గడువు పెంచినప్పుడు కాంట్రాక్టర్ ఇంజనీర్లకు నివేదించినట్లు సమాచారం.

పలుమార్లు ప్రత్యేక అడ్వాన్సులు....

ఒప్పందం ప్రకారం గుత్తి దారుకు చెల్లించే మొబలైజేషన్ అడ్వాన్స్ కాకుండా, పలు దఫాల ప్రత్యేక అడ్వాన్సులు ప్రభుత్వం చెల్లించింది.రూ.1925 కోట్లతో ఒప్పందం చేసుకోగా ఇందులో రూ. 1,585.32 కోట్లు చెల్లించారు. ఇది కాకుండా పెరిగిన ధరల పైన రూ .269.11 కోట్లు, స్టీలు, సిమెంటుపైనే కాకుండా, లేబర్ మొదలైన వాటిపై మరో రూ .388.39 కోట్లు. మొత్తం రూ.2242.82 కోట్లు చెల్లించారు. చివరగా 2019 జూలై నుంచి 2020 జూలై వరకు చెన్నైలో ఉన్న బేరింగ్ ను తేవడానికి రూ. 62.95 కోట్లు ప్రత్యేక అడ్వాన్స్ ఇచ్చారు.

పూర్తి కావాలంటే.....చేసిన పనికి బిల్లులు సకాలంలో చెల్లించాలి

ఆరు నెలల క్రితం అవుట్ లెట్ వైపు బేరింగ్ అమర్చి పనులు కొనసాగుతున్నాయి. ఇన్లెట్ వైపు కూడా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్తు బిల్లులు కట్టలేని పరిస్థితి ఉంది .2021 జనవరి నుండి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఈ మధ్యకాలంలోనే విద్యుత్ బిల్లు చెల్లించడంతో సరఫరా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లోని వెలిగొండ సొరంగ మార్గంలో ఇచ్చినట్లుగా డి వాటరింగ్ కు విదేశీ కరెన్సీలో మార్పుల కారణంగా అదనంగా అయిన మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని కూడా గుత్తేదారు కోరుతున్నారు. ఇవన్నీ చేస్తే 2023 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని గుత్తేదారు నివేదించినట్లు సమాచారం. కానీ ఇదంతా సులభం కాదు .ఆ ప్రాజెక్టు మీద ప్రభుత్వాలకు శ్రద్ధ లేకపోవడం వల్ల 2025 చివరి నాటికి కూడా పూర్తి అయ్యే పరిస్థితి లేదు.

గెలుపెవరిదో..!

మొదటిపేజీ తరువాయి...

ఈసారి ప్రజలు ఆదరించారని తమ గెలుపు తథ్యమని బీఎస్పీ నాయకులు ధీమాలో ఉన్నారు. అదేవిధంగా ఇతర పార్టీల నాయకులు, ఇండిపెండెంట్ లు గెలుపు పై ఆశలు పెట్టుకున్నారు.

నేడే కౌంటింగ్... తొలుత మిర్యాలగూడ... చివరగా దేవరకొండ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల ఫలితాలు నేడు వెల్లడికానున్నాయి. నల్గొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు నల్గొండ శివారులోని దుప్పలపల్లి ఎఫ్సీఐ గోదాంలో జరుగనుంది. అదేవిధంగా సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల ఫలితాలు ఆ జిల్లా కేంద్రంలో, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు నియోజకవర్గాలకు సంబంధించి ఆ జిల్లా కేంద్రంలో ఫలితాలు రానున్నాయి. ఉదయం 7 గంటలకు పోటీ చేసే అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూములను తెరుస్తారు. ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు లెక్కిస్తారు. అవి పూర్తి అయిన తర్వాత ఈవీయంలోని ఓటును లెక్కిస్తారు. ఓట్ల లెక్కింపు కోసం ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుల్ లను ఏర్పాటు చేశారు. ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్లు ఉంటారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కోసం నాలుగు టేబుల్స్, సర్వీస్ ఓట్ల లెక్కింపు కోసం మరో టేబుల్ ను ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ19, నల్గొండ 21, మునుగోడు నకిరేకల్ నాగార్జునసాగర్ నియోజవర్గంలో 22 రౌండ్ల వారిగా ఓట్లు లెక్కించనున్నారు. ఒక్కొక్క రౌండ్ 20 నుంచి 40 నిమిషాల వరకు సమయం పట్టనుంది. తొలుత మిర్యాలగూడ ఫలితం వెల్లడికాగా చివరిగా దేవరకొండ ఫలితం వెళ్లడవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఫలితాలు సాయంత్రం నాలుగు గంటల వరకు వెల్లడి కానున్నాయి.

ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి...

పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలైన మునుగోడు, నల్లగొండ, దేవరకొండ, నకిరేకల్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ లకు సంబంధించిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములకు భద్రతాపరమైన ఏర్పాట్లను కల్పించినట్లు ఆయన తెలిపారు. అంతేకాక సీసీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూములను 24 గంటలు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన వివరించారు. పోటీలో నిలిచిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు, వివిధ రాజకీయ పార్టీల ఏజెంట్లు ఫారం 18 ద్వారా దరఖాస్తు చేసుకుని ఐడీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని ఆయన అన్నారు. నేడు ఉదయం 7 గంటలకు ఏజెంట్లు చేరుకొని వారికి కేటాయించిన స్థానంలో అందుబాటులో ఉండాలన్నారు. మీడియా సెంటర్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తామని కౌంటింగ్ అబ్జర్వర్లకు వివరించారు. పోలీసుల ద్వారా భారీ కేట్లు ఏర్పాటు చేయించి బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు హేమంత్ కేశవ్ పాటిల్, జే. శ్రీనివాస్, రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.



తుది రాండమైజేషన్ పూర్తి

- నియోజకవర్గానికి 132 చొప్పున కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్ల కేటాయింపు
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నేడు జరిగే శాసనసభ ఎన్నికల కౌంటింగ్‌కు అవసరమైన సిబ్బంది తుది రాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి..కర్ణన్ తెలిపారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు పరిశీలకులు ప్రతీ పాల్ చౌహాన్, ఆర్. మనుల్ రాజ్, జైనే%శీ%ద్ర సింగ్ ల సమక్షంలో నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ సిబ్బంది తుది రాండమైజేషన్ నిర్వహించారు. నియోజకవర్గానికి 132 మంది చొప్పున కౌంటింగ్ సూపర్ వైజర్స్, 132 కౌంటింగ్ అసిస్టెంట్స్, 132 మైక్రో అబ్జర్వర్స్ సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు జే. శ్రీనివాస్, రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

గత ఆధిక్యాన్ని అధిగమించేనా?

- 14 సార్లు ఎన్నికలు... ఏడుగురు ఎమ్మెల్యేలు
- అత్యధిక మెజార్టీ సాధించింది సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలే

నవతెలంగాణ-నకిరేకల్

నవంబర్ 30న జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నుండి చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నుండి వేముల వీరేశం పోటీపడ్డారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఎన్నికలు జరిగే వరకూ ఇరువురి మధ్య హోరాహోరీ పోరు జరిగింది. ఈ పోరులో ఎవరు ఎంత మెజార్టీతో గెలుస్తారో నన్న ఉత్కంఠకు నేటితో తెరపడనుంది.

అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేలు వీరే

1957 సంవత్సరంలో నకిరేకల్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి 2018 వరకు 14 సార్లు ఎన్నికలు జరగగా ఏడుగురు ఎమ్మెల్యేలుగా పనిచేశారు. ఈ ఏడుగురు ఎమ్మెల్యేలలో ఇరువురు మాత్రమే ఇరవై వేల పైచిలుకు మెజార్టీని సాధించారు. 1994లో సిపిఎం పార్టీ నుండి పోటీ చేసిన నర్రా రాఘవరెడ్డికి 59,216 ఓట్లు రాగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన నేతి విద్యాసాగర్ కు 23,110 ఓట్లు వచ్చాయి. దీంతో నర్రా రాఘవరెడ్డి మొట్టమొదటిసారిగా అత్యధికంగా 36వేల 106 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1985లో సిపిఎం పార్టీ నుండి నర్రా రాఘవరెడ్డి పోటీ చేయగా 53 వేల 144 ఓట్లు, కాంగ్రెస్ పార్టీ నుండి చిన్న వెంకట రాములు పోటీ చేయగా 23,444 ఓట్లు వచ్చాయి. దీంతో రాఘవరెడ్డి 29వేల 700 ఓట్ల మెజార్టీని సాధించారు. అదేవిధంగా 2004లో సిపిఎం నుండి నోముల నరసింహయ్య పోటీచేసి 66,999 ఓట్లు సాధించగా టిడిపి నుండి కటికం సత్తయ్య గౌడ్ పోటీ చేసి 42వేల 777 ఓట్లు సాధించారు. కటికంపై నోముల24, 222 ఓట్ల మెజార్టీని సాధించారు. ఆ తర్వాత జరిగిన ఏ ఎన్నికల్లో కూడా 20 వేల పైచిలుకు మెజార్టీని సాధించిన ఎమ్మెల్యేలు లేరు.

ఏ ఎమ్మెల్యే కు ఎంత మెజార్టీ వచ్చిందంటే..



1957లో పిడిఎఫ్ నుండి పోటీ చేసిన ధర్మ బిక్షం కు 20,763 ఓట్లు రాగా కాంగ్రెస్ నుండి పోటీ చేసిన కె.వి రావుకు 13393 ఓట్లు వచ్చాయి. కె.వి. రావు పై ధర్మభిక్షం 7370 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1962 లో సిపిఐ నుండి నంద్యాల శ్రీనివాస్ రెడ్డి పోటీచేసి 27,442 ఓట్లు సాధించగా కాంగ్రెస్ నుండి పోటీ చేసిన కేఆర్ రెడ్డి 22,736 ఓట్లు సాధించాడు. కేఆర్ రెడ్డి పై నంద్యాల శ్రీనివాసరెడ్డి 4706 ఓట్ల మెజార్టీ సాధించారు. 1967లో సిపిఎం నుండి నర్రా రాఘవరెడ్డి పోటీ చేసి 24,741 ఓట్లు రాగా ఎం. కమలమ్మకు 17771 ఓట్లు వచ్చాయి. 6970 ఓట్ల మెజార్టీతో రాఘవరెడ్డి గెలుపొందారు. 1972లో మూసపాటి కమలమ్మ నర్రా రాఘవరెడ్డి పై 3836 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 1983 లో సిపిఎం నుండి పోటీ చేసిన నర రాఘవరెడ్డికి 29355 ఓట్లు రాగా కాంగ్రెస్ నుండి పోటీ చేసిన ఇంద్రసేనారెడ్డికి 28,709 ఓట్లు వచ్చాయి, అత్యల్పంగా 646 ఓట్ల మెజార్టీతో రాఘవరెడ్డి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా టిడిపి నుండి శాంతాదేవి పోటీ చేసింది. ఈమెకు 8887 ఓట్లు వచ్చాయి. 1989లో నర్రా రాఘవరెడ్డి జి. విద్యాసాగర్ రెడ్డి పై 12,628 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదేవిధంగా 1999లో నోముల నరసింహయ్య కటికం సత్తయ్య గౌడ్ పై 7115 ఓట్లతో గెలుపొందారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత కాంగ్రెస్ నుండి చిరుమర్తి లింగయ్య పోటీచేసి 72,023 ఓట్లు సాధించగా సిపిఎం నుండి పోటీ చేసిన మామిడి సర్వయ్య కు 59,847 ఓట్లు వచ్చాయి. మామిడి సర్వయ్య పై చిరుమర్తి 12,176 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2014లో టిఆర్ఎస్ నుండి పోటీ చేసిన వేముల వీరేశంకు 62, 445 ఓట్లు రాగా కాంగ్రెస్ నుండి చిరుమర్తి లింగయ్య పోటీచేసి 60,075 ఓట్లు సాధించారు. చిరుమర్తిపై వేముల వీరేశం 2370 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018 లో కాంగ్రెస్ నుండి చిరుమర్తి లింగయ్య పోటీ చేసి 93,699 ఓట్లు సాధించగా టిఆర్ఎస్ నుండి పోటీ చేసిన వేముల వీరేశం కు 85,440 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో వేముల వీరేశంపై చిరుమర్తి 8259 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

చివరగా ఒకసారి

నవంబర్ 30న జరిగిన సాధారణ ఎన్నికల్లో చిరుమర్తి, వేముల వీరేశం మూడవసారి పోటీపడ్డారు.ఈ ఎన్నికలు 2018 ఎన్నికల కంటే హోరాహోరీ ని తలపించాయి. మేము గెలుస్తామంటే... మేము గెలుస్తామని రెండు రోజులుగా ఎమ్మెల్యే అభ్యర్థులు కార్యకర్తల సమావేశంలో సమాలోచనలు చేస్తూ మెజార్టీని సైతం అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం తాను 40 వేల పైచిలుకు మెజార్టీతో గెలుస్తానని, నియోజకవర్గంలో కారు జోరు ఏ మాత్రం తగ్గలేదని, సైలెంట్ ఓటింగ్ తనను గెలిపిస్తుందని చిరుమర్తి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇరువురిలో ఎవరు ఎంత మెజార్టీతో గెలుస్తారో నేటితో తేలనుంది.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- ఆర్డీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పాల్వాయి రజినికుమారి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి రజినికుమారి అన్నారు.శనివారం జిల్లాకేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి, అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌లో ఉండి సేవ చేసేందుకు గత నెల 18న టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో తాను చేరానని తెలిపారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గెలుపు పవనాలు వీస్తున్నాయని పేర్కొన్నారు.బడుగు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు.బీఆర్ఎస్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దామోదర్‌రెడ్డి గెలవడం ఖాయమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కంచుకోటని మరోమారు రుజువు కాబోతుందన్నారు.అనంతరం ఆమె దామోదర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



నేడు అరోరా ఇంజనీరింగ్ కాలేజీలో ఓట్ల లెక్కింపు

- ఏర్పాట్లు పూర్తి
- పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు భువనగిరి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కార్యక్రమం భువనగిరి పట్టణంలోని అరోరా ఇంజనీరింగ్ కళాశాలలో చేయనున్నారు అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేశారు ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ పొందిన వారు కౌంటింగ్ చేయనున్నారు. భువనగిరి నియోజకవర్గంలో 257 బూతులు 14 టేబుల్స్ 19 రౌండ్లు చేయనున్నారు. ఒక్కొక్క రౌండ్ కు 14 బూతుల ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఆలేరు నియోజకవర్గంలో 309 పోలింగ్ బూతులు ఉన్నాయి. 14 టేబుల్ 23 రౌండ్లు కౌంటింగ్ చేయనున్నారు. ఎన్నికల కౌంటింగ్ పరిశీలకులు ఇతర సిబ్బంది 300 మంది పోలీసులు, మరో 300 మంది వివిధ పార్టీల ఏజెంట్లు ఒక్కొక్క పార్టీ తరపున 14 మంది సుమారు రెండు వందల మంది జర్నలిస్టులు కి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు రానున్నారు. ఉదయం ఏడు గంటల లోపు వచ్చిన వారిని కౌంటింగ్ కేంద్రానికి అనుమతి ఇవ్వాలనే ఎన్నికల నిబంధనను పాటించనున్నారు.

భారీ బందోబస్తు:ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దళాలు స్థానిక పోలీసులతో స్థానిక అరోరా కళాశాల కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లాలోని ఎస్సైలు సీఐలు తో పాటు ఏసిపి డిసిపిలు ప్రత్యేక పర్యవేక్షణ చేయనున్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ చేయనున్నారు. మీడియాకు ప్రత్యేకమైన ఏర్పాట్లు కౌంటింగ్ ఎప్పటికప్పుడు తెలిసే విధంగా మీడియాకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. భువనగిరి నియోజకవర్గానికి ఒక రిపోర్టర్ ను ఆలేరు నియోజకవర్గానికి మరో రిపోర్టర్ తో పాటు ఆ పత్రిక తరఫున ప్రత్యేకమైన ఫోటోగ్రాఫర్ కు అనుమతి ఇచ్చారు. కౌంటింగ్ సిబ్బందికి పోలీసు కు మీడియాకు అల్పాహార, మధ్యాహ్న భోజనము, వాటర్ స్నాక్స్ ఏర్పాట్లు చేశారు.



ప్రతి నియోజకవర్గ కౌంటింగ్ కేంద్రంలోనూ అబ్జర్వర్ల పర్యవేక్షణ

- సెల్‌ఫోన్లకు అనుమతి లేదు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కౌంటింగ్ కార్యక్రమాన్ని సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.శనివారం సూర్యాపేటలోని మార్కెట్ యార్డ్‌లో మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లతో జరిగిన సమావేశంలో అబ్జర్వర్లు బాలకిషన్ ముండా, కౌశిగన్,ఐ.ఆనంద్‌కుమార్, హిందోల్ దత్తతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ ఆదివారం సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుందన్నారు.ముందుగా సర్వీస్ ఓటర్స్ లెక్కింపు,తర్వాత పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు.సిబ్బంది కౌంటింగ్ విధులకు వచ్చినపుడు జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన ఆర్డర్ తో పాటు తమ ఐడి కార్డును తప్పక తీసుకొని రావాలని, అలాగే సిబ్బంది ఎవరు తమ సెల్‌ఫోన్లను కౌంటింగ్ కేంద్రంలోకి తీసుకొని రావొద్దన్నారు.ఉదయం కౌంటింగ్‌హాల్‌లో సిబ్బంది విధులను అబ్జర్వర్లు థర్డ్ ర్యాండమైజేషన్ చేస్తారన్నారు.అనంతరం సిబ్బంది వారికి కేటాయించిన టేబుల్స్ వద్ద విధులు నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఏజెంట్లకు కనిపించే విధంగా చేయాలన్నారు.మైక్రో అబ్జర్వర్లు రౌండ్ వైస్ డేటాను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు.అబ్జర్వర్లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అధికారులందరూ సిబ్బంది బాగా చేశారని అభినందించారు. అలాగే కౌంటింగ్ ప్రక్రియను కూడా జాగ్రత్తగా నిర్వహించాలని వారు తెలిపారు. ప్రతిప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అంద్రప్రభ కలెక్టర్ లోకల్ బాడీ సీహెచ్.ప్రియాంక అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలి

- 14 కౌంటింగ్ టేబుల్ లు, ఒక పోస్టల్ బ్యాలెట్ టేబుల్ ఏర్పాటు
- ఏ సమస్య తలెత్తినా రిటర్నింగ్ అధికారికి తెలపాలి
- జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అధికారులకు సూచించారు. శనివారంనాడు కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు కౌంటింగ్ అబ్జర్వర్లు ప్రతీ పాల్ చౌహాన్, ఆర్. మనుల్ రాజ్, జైనేంద్ర సింగ్, లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ఉదయం 8 గంటలకు తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లి లో గల గోదాముల్లో జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభ మవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందన్నారు. ప్రతి నియోజక వర్గానికి 14 కౌంటింగ్ టేబుల్లు, ఒక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ బృందంగా విధులు నిర్వహిస్తారని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రిజర్వ్ బృందాలు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఏదేని సమస్య తలెత్తితే రిటర్నింగ్ అధికారికి తెలియజేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ ప్రక్రియను గమనించాలని, ఎలాంటి సమస్యలేకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి రౌండ్ వారి వివరాలు ఆర్వోకు అందేలా చూడాలని,కౌంటింగ్ ఏజెంట్లకు రిజల్ట్ చూపించి సంతకాలు తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్, నోడల్ ఆఫీసర్లు వెంకయ్య, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

